


నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 12 సెప్టెంబర్ 2025

పేజీలు 8




నందలూరు మండలంలో టిడిపి బలోపేతానికి కలిసి పనిచేద్దాం

## టిడిపి కార్యకర్తల పార్టీ...

-సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం,,,

-రాబోవు ఎన్నికలలో నందలూరు మండలంలో తిరుగులేని విజయాన్ని సాధిద్దాం

-నందలూరు టిడిపి కార్యకర్తల సమావేశంలో రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** కలిసికట్టుగా పనిచేసి నందలూరు మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేసి రాబోవు ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కార్యకర్తలకు కావలసిన అన్ని విషయాలలోనూ తాను సంపూర్ణ సహకారం అందిస్తానని, ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి నందలూరు లో టిడిపి నీ తిరుగులేని శక్తి గా తీర్చి దిద్దుద్దాం అని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో



నందలూరు మండలం నందలూరు పంచాయతీ నీలిపల్లి ఉప్పు శెట్టి సుధీర్ ఆధ్వర్యంలో నందలూరు సర్పంచ్ రాము, రెడ్డయ్య ఉప్పు శెట్టి ప్రసాదు, అన్నపల్లి సుబ్బయ్య, శీను, తుమ్మలూరు మనీ, గన్నపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## జగన్‌కు మైండ్ బ్లాక్ అయింది...!

-జగన్ అభివృద్ధి చేసి ఉంటే 11 స్థానాలే ఎందుకు వస్తాయి

-కడప నుంచి పీలేరు వరకు 4 లైన్ల రహదారులు

-త్వరలో గువ్వల చెరువు ఘాట్‌లో టన్నెలు ఏర్పాటుకు టెండర్లు

-మార్కెట్ల యార్డుల అభివృద్ధికి కృషి చేస్తాం

-జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

-యూరియా పంపిణీలో తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

-జలజీవన్ మిషన్ కింద రూ.400 కోట్లతో 840 పల్లెలకు నీరు

-మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణాస్వీకారంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

జగన్ మోహన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయిందని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, కుటుంబసంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి మార్కెట్ యార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర రవాణా, యవజనక్రీడా శాఖ మంత్రి మండిపల్లి

మిగతా 3లో




## డాక్టర్ టు డైరెక్టర్

-నిత్యం పార్టీ కోసమే,,, -హొదా ఏదైనా ఉండేది పసుపు జెండా నీడనే,,

-35 ఏళ్లుగా జెండా మోసిన పసుపు శ్రామికుడు,,

-చివరి శ్వాస వరకు సైకిల్ తోనే ఉంటా

-విధేయతకు ప్రత్యేక స్థానం ఉంటుందని నిరూపించిన అధిష్టానం,,,

-నూర్ భాషా, దూదేకుల కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ రాష్ట్ర డైరెక్టర్‌గా నాగూరు వీరభద్రుడు

-బాధ్యత పెరిగింది, టీడీపీ గెలుపు కోసమే నిత్యం పనిచేస్తా,,,

-నమ్మకాన్ని నిలబెట్టుకుని అందరికి మంచి చేస్తా,,

2 లో






## నూతన కలెక్టర్‌గా నిశాంత్‌కుమార్

**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నిశాంత్ కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను బదిలీ చేశారు. నిశాంత్ కుమార్ గతంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా పనిచేశారు. కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో చామకూరి శ్రీధర్ జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే కాక, భూ కబ్జాదారుల్లో ముప్ప తిప్పలు పెట్టిన అధికారిగా పేరు సంపాదించారు. భూ కబ్జాలను అరికట్టడంలో ఆయన చూపిన కట్టుదిట్టమైన చర్యలతో జిల్లా ప్రజల నుండి ప్రశంసలు పొందారు. అయితే ఆయనను ఎక్కడికి బదిలీ చేశారో ఇంకా తెలియాల్సి ఉంది.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు

-పాఠశాలల సమస్యలపై జడ్పీటిసి ప్రత్యేక దృష్టి,,

-నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తా,,,

-జగన్ రాజు ఆదేశాలతో సమస్యలపై ముందుకు,,,

-ఒంటిమిట్ట మండలంలో పాఠశాలల పరిస్థితి చూస్తే బాధేస్తుంది,,,

-చమర్తి ఆధ్వర్యంలో పాఠశాలల సమస్యలు తీర్చేలా చర్యలు,,,

-ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి

2 లో





# డాక్టర్ టు డైరెక్టర్

**ఆర్.ఎం.పి డాక్టర్గా,తెలుగు దేశం కార్యకర్తగా మొదలైన ఆయన ప్రస్థానం నేడు రాష్ట్ర స్థాయిలో పదవి సాధించి తన పనితీరుకు,పార్టీ పట్ల నిబద్ధత ఎలాంటిదో,అధిష్ఠానం మనసులో,నియోజకవర్గ నాయకులలో తన స్థానం ఏమిటో నిరూపించారు నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగూరు వీరభద్రుడు.డాక్టర్ గా ప్రజా పల్స్ తో ప్రయాణం మొదలుపెట్టి నేడు రాష్ట్ర డైరెక్టర్గా ప్రజా సేవలో మరింత బాధ్యత ను వీరభద్రుడు**

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ చింతకొమ్మదిన్నె గ్రామంలో 1970 జూన్ ఒకటో తేదీన నాగూరు వీరభద్రుడు జన్మించారు. తల్లిదండ్రులు నాగూరు బాబు సాహెబ్ తల్లి బావమ్మ. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చింతకొమ్మదిన్నె జడ్పీ హైస్కూలు లో, ఇంటర్మీడియట్ కడప కాలేజీ తర్వాత ఆర్ఎంపి కోర్సు పూర్తి చేసి 1992లో కడప జిల్లా సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామంలో ప్రాక్టీస్ మొదలు పెట్టినారు. 1990 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. 2014 నుంచి 31వ బూతు ఇన్చార్జిగా పనిచేస్తూ పార్టీకి సేవలందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆయన సేవలకు గాను ప్రభుత్వం మాధవరం గవర్నమెంట్ ఆసుపత్రిలో అడ్వైజర్ కమిటీ మెంబర్ గా నియమించినారు. ఆ తర్వాత వారు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎనలేని సేవలు పార్టీకి అందించారు. ఈయన సేవలను గుర్తించిన పార్టీ 2020 సంవత్సరంలో రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడిగా నియమించింది. గత రాక్షస పాలనలో సైతం మొక్కవోని దీక్షతో అధైర్య పడకుండా ,ప్రలోభాలకు లొంగకుండా పార్టీలోనే స్థిరంగా ఉంటూ పార్టీ ఆదేశాల ప్రకారం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ, నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు. తర్వాత కొన్ని కారణాలవల్ల మాధవరం గ్రామపంచాయతీ లో పార్వతీపురం నందు వార్డు నెంబరు ఉప ఎన్నిక రావడం జరిగింది. అభ్యర్థి నిలబడే పరిస్థితి లేని సమయం లో ఒక బలమైన అభ్యర్థిని నిలబెట్టి అరాచకమైన వైసీపీ పాలనలో సైతం అభ్యర్థిని గెలిపించుకొని టీడీపీ పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉంది అని కార్యకర్తల్లో ఎంతో ధైర్యం నింపే విధంగా విజయం సాధించారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం చేస్తున్నా అరాచక పాలనకు వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ఇదేం కర్మ, బాదుడే బాదుడు, హౌస్ మ్యాపింగ్ ఓటర్ వెరిఫికేషన్, మహాశక్తి, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజలకు పార్టీని అనుసంధానం చేస్తూ వచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా చురుగ్గా పాల్గొన్నారు.నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సిద్ధవటం మండలం



గుండా సాగినప్పుడు వారి వెంట తన అనుచరులతో నడిచారు. యువ గళం లో వచ్చిన జనాదరణను తట్టుకోలేక 2023లో చంద్రబాబు ని అక్రమ అరెస్టుకు గురి చేసిన సమయంలో అక్రమ అరెస్టుకు నిరసనగా రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆధ్వర్యంలో రాజంపేటలో నిర్వహించిన బాబుతో నేను కార్యక్రమానికి దాదాపు 50 రోజులు పాల్గొని ప్రత్యేక నిరసనలు తెలియజేశారు. చంద్ర బాబు విడుదల అయిన తర్వాత కూడా చేపట్టిన ఆన్లైన్ కార్యక్రమం సూపర్ సిక్స్ నిర్వహిస్తూ ప్రజలకు బాబు గారి పాలన గురించి వివరిస్తూ 2024లో గెలుపు దిశగా పార్టీని తీసుకు వెళ్లేందుకు దోహదపడ్డారు. అనివార్య కారణాలవల్ల రాజంపేట నియోజకవర్గం లో పార్టీ ఓడిపోయిన కూడా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇటీవల జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో సైతం ఎంతో చురుగ్గా పాల్గొని కూటమి అభ్యర్థి విజయానికి తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించారు. ప్రజలలో ఈయనకు ఉన్న క్లీన్ ఇమేజ్ ను పార్టీ కోసం కష్టపడే తత్వాన్ని గుర్తించి అధిష్ఠానం నేడు వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవిని కట్టబెట్టింది. వీరి ప్రయాణం ముందుకు సాగుతూ వారు ఎన్నో గొప్ప గొప్ప పదవులను అలంకరించాలని కష్టపడే ప్రతి కార్యకర్తలు సముచిత స్థానం లభిస్తుందని వీరభద్రుడి నియామకమే నిదర్శనం.

**తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ తోనే**


తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని, ఎన్ని ప్రలోభాలు ఎదురైన, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాను నమ్ముకున్న పార్టీకి ఎల్లప్పుడూ పనిచేస్తానని, అలాగే దాదాపు 35 సంవత్సరాలుగా తనతో నడుస్తున్న శ్రేయోభిలాషులు స్నేహితులు కార్యకర్తలు టిడిపి నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, మండల అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి, నూర్ భాష, దూదేకుల అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు, తమ యువ నేత నారా లోకేష్ ఆశీస్సులతో రాజంపేట ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విజయానికి కృషి చేస్తానని వీరభద్రుడు తెలియజేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలి



**చిట్వేలి, మేజర్ న్యూస్:** మండల స్థాయి స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్లో ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 18,19 తేదీలలో నిర్వహించనున్నామని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గ రాజు గురువారం, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా అండర్-14, అండర్-17 విభాగాలలో బాలురు, బాలికలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగ, అథ్లెటిక్, చెస్ మొదలగు ఏడు అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18వ.తేదీ గేమ్స్,అలాగే 19వ.తేదీ అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా కేజీబీవీలు,ఏపీ మోడల్ స్కూల్స్, అలాగే హైస్కూల్ ప్లస్ లలో చదివే ఇంటర్ విద్యార్థులు నేరుగా జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో పాల్గొనవచ్చని తెలిపారు.ఈ చక్కటి అవకాశాన్ని చిట్వేల్ మండల పరిధిలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల పీడీ, పిఇటిలు అర్హత గల క్రీడాకారుల జాబితా, మధ్యాహ్నం భోజన అటెండెన్స్ ఫామ్స్ వెంట తీసుకొని రావాలని వారు సూచించారు. మరిన్ని వివరాలకు ప్రధానోపాధ్యాయులు ఫోన్ నెంబర్ 9966173441 సంప్రదించగలరని తెలిపారు.

## నానో యూరియాతో రైతుకు లాభదాయకం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని పెద్దపాలెం రైతు భరోసా కేంద్రంలో గురువారం మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యూరియాను పంటలు చురుకైన పెరుగుదల దశలో, లీటరు నీటికి 2-4 మి.లీ. చొప్పున కలిపి ఆకులపై పిచికారీ చేయాలి. ఎకరాకు 250-500 మి.లీ. చొప్పున దీనిని వాడాలి. ఈ పిచికారీని, మొదటి స్ప్రే చేసిన 20-25 రోజులకు లేదా పంట పుష్పించే వారం ముందు మరోసారి చేయవచ్చు. సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాను తక్కువ పరిమాణంలో వాడవచ్చు, ఇది పంటలకు ఎక్కువ నత్రజనిని అందించి పర్యావరణానికి మేలు చేస్తుందని అన్నారు. నానో యూరియా పంటలకు నత్రజనిని సమర్థవంతంగా అందిస్తుంది, ఫలితంగా దిగుబడి పెరుగుతుంది.సంప్రదాయ యూరియాతో పోలిస్తే, నానో యూరియాను తక్కువ మోతాదులో వాడవచ్చు మరియు మొక్క దీనిని 80% వరకు వినియోగించుకుంటుంది, ఇది పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది.నానో యూరియా వాడకం పర్యావరణానికి మేలు చేస్తుంది మరియు సంప్రదాయ యూరియా కంటే అధిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీల, సర్పంచ్ వెంకటరమణ, గుత్తికొండ త్యాగరాజు,శీనా, వ్యవసాయ శాఖ సిబ్బంది సోమశేఖర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలంలోని పాఠశాలల పరిస్థితి చూస్తే బాధ కలుగుతుందని, ఇన్నేళ్లుగా అధికారంలో ఉండి నాయకులుగా చలామణి అయిన వారు పాఠశాలలను పట్టించుకోకుండా, అవి శిథిలావస్థలో ఉండి వర్షం వస్తే చాలు చిన్నారులు ఇబ్బంది పడే విధంగా కొనసాగుతున్న, నేటికీ అలాగే ఉండడం బాధాకరమని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి తెలియజేశారు. గురువారం ఒంటిమిట్ట మండల కేంద్రంలోని హరిజనవాడ పాఠశాల, ఉర్దూ పాఠశాల, నర్వకాటపల్లి హరిజన వాడ పాఠశాలలను ఆయన మండల అభివృద్ధి అధికారి మరియు విద్యాశాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలల్లో ఉన్న సమస్యలను, చేపట్టవలసిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశాకిరణం నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉన్నారని, ఆయన పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని, అయితే గత 30 ఏళ్లుగా స్థానికంగా వైసిపి నాయకులు పెత్తనం చెలాయిస్తూ కనీసం పాఠశాలలకు మరమ్మత్తులు కూడా చేయలేకపోయారని, ఇది ఏదో విమర్శలు చేయాలని కాదని స్వయంగా పాఠశాలలను పరిశీలిస్తే ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని ఆయన తెలియజేశారు. వర్షం వస్తే కారుతూ, తరగతి గదులు లేక ఆరుబయటే విద్యార్థులు చదువుకోవడం, వర్షం వస్తే ఇబ్బందులు పడడం, శిథిలావస్థకు వచ్చిన పాఠశాలల్లోనే బోధన జరగడం, పాడైపోయిన కిటికీలు ఇలా ఒకటేమిటి ఒంటిమిట్ట మండలంలో చాలా పాఠశాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని, అయితే రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో యువనేత నారా లోకేష్ అడుగుజాడల్లో పాఠశాలల్లో సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక



రూపొందిస్తున్నామని, సమస్యలన్నిటిని ఉన్న తాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలలకు మరమ్మత్తులు చేయించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి పిల్లవాడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా



ఉండేలా చర్యలు చేపడతామని, ఒంటిమిట్ట అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, చమర్తి ఆధ్వర్యంలో నిధులు తీసుకువచ్చి 30 ఏళ్లలో ఒంటిమిట్ట పాఠశాలలకు పట్టిన గ్రహణాన్ని తొలగిస్తామని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉన్నట్టే ఒంటిమిట్ట మండల సమస్యలకు కూడా ఉప ఎన్నికల లో టిడిపి విజయంతో గ్రహణం వీడిందని, త్వరలోనే అభివృద్ధి బాటలో ఒంటిమిట్ట మండలం నడుస్తుందని ఆయన తెలియజేశారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి అందుకు పరిష్కార మార్గాలు వెతకాలని, తాము కూడా ఎల్లప్పుడూ అధికారులకు సహకారం అందిస్తామని, ఒంటిమిట్ట అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, దయవుంచి ప్రతి ఒక్కరు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, తమతో కలిసి అభివృద్ధికి నడుంబిగించాలని ఆయన తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025

# కన్యాకుమారి రైలు నిలుపుదలపై హర్షం



**నందలూరు మేజర్ న్యూస్:** పూణే నుండి కన్యాకుమారి వెళ్ళు జయంతి ఎక్స్ప్రెస్ రైలు గురువారం నందలూరు రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేయడంపై అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యుడు ఏనుగుల బాలాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. నందలూరు రైల్వే స్టేషన్ కి అయ్యప్ప భక్తులతో చేరుకొని రైలు లోకో పైలెట్, సహాయ లోకో పైలెట్ మరియు గార్డ్ లను శాలువాతో సన్మానించి స్వీట్స్ ని అందచేసి ఆనందాన్ని పంచుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ 19 నుండి నందలూరు రైల్వే స్టేషన్ లో పలు రైల్లకు నిలుపుదలను తీసివేశారు. ఐదు సంవత్సరాల అనంతరం పూణే కన్యాకుమారి జయంతి రైలును గురువారం నుండి నిలుపుదల చేయడం వలన నందలూరు వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. శబరిమల సీజన్ అక్టోబర్ నెల నుండి ప్రారంభం కావడం వలన నందలూరు పరిసర ప్రాంతాలలోని అయ్యప్ప భక్తులకు ప్రయాణం సులభతరమైంది. ఈ సందర్భంగా నందలూరులో పూణే, కన్యాకుమారి జయంతి ఎక్స్ప్రెస్ రైలు ఆపడంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ చొరవ చూపారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ కి రైల్వే బోర్డు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు తోట శివ శంకర్ రాచూరి మురళీధర్,ముమ్మడిశెట్టి సుధాకర్, మోహన్, పరందామా, నాగభూషణం, సురేష్, రమేష్, శశిధర్ బిజెపి నాయకులు ఆంధ్ర శివారెడ్డి, జయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

### - నిమ్మనపల్లెలో ఘనంగా రాజంపేట ఎంపీ జన్మదిన వేడుకలు





**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పరితపించే నాయకుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లి బస్టాండ్ కూడలిలో వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,కో-కన్వీనర్ దవ్ నాగరాజ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా మూడుసార్లు విజయం సాధించి పార్లమెంట్ అభివృద్ధికి మిథున్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు.ఎంపీగా ప్రజలకు ఎంతో సేవలు అందించారని,దీంతో ఆయన ప్రజల అభిమానాన్ని చేరుకున్నారన్నారు.తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అడుగుజాడలలో నడుస్తూ పెద్దిరెడ్డి కుటుంబంలో ఆణిముత్యంలాగా ప్రసిద్ధి గడించారన్నారు.నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న నేపథ్యంలో ఏపీ లిక్కర్ స్కాంలో ఎంపీపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో అక్రమ కేసుల నుండి ఎంపీ త్వరగా బయటపడాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలలో పెద్దఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

# అప్పుల బాధలతో యువకుడు ఆత్మహత్య





**రామాపురం మేజర్ న్యూస్:** అప్పుల బాధలతో యువకుడు కుంచపు నాగేంద్ర(35) ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు మండలంలోని రాచపల్లి పంచాయతీ వడ్డేపల్లి కు చెందిన నాగేంద్ర అప్పుల బాధలు తట్టుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులుతెలిపారు మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు

### నాగేంద్ర కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న నాగేంద్ర కుటుంబానికి మండిపల్లెకుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు నాగేంద్ర మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆసుపత్రి వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆయన వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం - ఆడపిల్లలను చదివిద్దాం

### -డిప్యూటీ. హెచ్. ఈ.ఓ. మహమ్మద్ రఫీ



**కలికిరి మేజర్ న్యూస్:** ఆడపిల్లలను రక్షిద్దాం -ఆడపిల్లలను చదివిద్దాం (భేటీ బచ్చావో -భేటీ పడావో )అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహమ్మద్ రఫీ అన్నారు. మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల లో డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రిన్సిపాల్ సోమశేఖర్ అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లల (0-6) లింగ నిష్పత్తి మన జిల్లా లో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారని, లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుంది అన్నారు. ఇందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి టి )అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసు కోవడం చట్ట రీత్య నేరం అని ఈ చట్టాన్ని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భం లో ఉన్న శిసువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. యుక్త వయసు లోని అమ్మాయిలు రక్తహీనతకు గురికాకుండ ఉండేందుకు రోజు మధ్యాహ్నం భోజనం తో పాటు బెల్లం చిక్కీ, కోడి గుడ్డు ఇస్తూ రాగి జావ కూడా ఇస్తున్నారని మరియు ప్రతీ గురువారం భోజనం అనంతరం ఐరెన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. చేతుల శుభ్రత, రతుశ్రావ పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని అన్నారు. సంవత్సరములో రెండు సార్లు నులిపురుగుల నిర్మూలన చేయడం జరుగుతున్నదని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు టోల్ ఫ్రీ నంబర్స్ 108,104, 1098,181,112,100 మరియు తెలీమానస్ 14416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక ఆరోగ్యం గురించి సలహాలు పొందవచ్చు అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006ప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయరాదనీ ఈ చట్టాన్ని అతిక్రమించి పెళ్లిళ్లు చేస్తే చట్టం ప్రకారం శిక్షర్హులు అన్నారు. అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోమశేఖర్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఏ. ఎన్. ఎమ్ లు ఉష, రమాదేవి, ఆశాకార్యకర్త రెడ్డెమ్మ,అధ్యాపకులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కు మైండ్ బ్లాక్ అయింది...!

(మొదటి పేజీ తరువాయి)రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన రాయచోటి మార్కెట్ యార్డు చైర్మన్ గా అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ గా శ్రీనివాసులు నాయుడు, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ గా షఫి నాయక్, వైస్ చైర్మన్ గా మల్లికార్జున, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు చూసి జగన్ మోహన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గత 5 సంవత్సరాలలో అభివృద్ధి చేసి ఉంటే రాష్ట్ర ప్రజలు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు. జగన్ హయాంలో 10లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉన్నదని గుర్తు చేశారు. జగన్ ఒక్క సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. ఇకపోతే రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డులను అభివృద్ధి చేస్తానని తెలిపారు. రైతన్నలకు బాసటగా మార్కెట్ యార్డు కమిటి సభ్యులు నిలవాలన్నారు. ప్రజల కోసం జీవించేవాడు, ప్రజల కోసం పరితపించేవాడు, ప్రజలకు సేవ చేయాలనే నిత్యం శ్రమించే వాడే రాజకీయ నాయకుడు అన్నారు. అటువంటి రాజకీయ నాయకుడు మీకు ఇవాళ రాంప్రసాద్ రెడ్డి రూపంలో రాయచోటి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన 65 లక్షల మందికి ఫించన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 68లక్షల మందికి తల్లికి వందనం ఇస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద 48 లక్షల రైతులకు రూ.20వేలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఇకపోతే స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా శ్రీశైలం నుంచి కుప్పం వరకు నీటిని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి జగన్ ఏమి మాట్లాడాలో అర్థం కావడం లేదన్నారు. సినిమా డైలాగ్ లాగా జగన్ మోహన్ రెడ్డిని నల్లమల్ల అడవిలో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిస్తే అడవిలోని చెట్లకు ఆకులు లేకుండా పోతాయని చమత్కరించారు. యూరియా పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియాను 90 శాతం సబ్సిడీతో కోరత లేకుండా అందిస్తున్నదని గుర్తు చేశారు. ఈ సబ్సిడీ వల్ల కేంద్ర ప్రభుత్వానికి సుమారు లక్షా 50వేల కోట్లు భారం పడుతున్నదని తెలిపారు. అనంతరం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 14 నెలల్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అంటే ఒక నమ్మకం అన్నారు. గడిచిన 5 సంవత్సరాల్లో జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ అనే మాట చెప్పి ప్రజలకు ముష్టి వేసి అధికంగా పన్నుల రూపంలో వసూలు చేసి ప్రజలకు, పార్టీలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికు దక్కుతుంద న్నారు. 5 సంవత్సరాలలో అభివృద్ధి చేసి ఉంటే 11 స్థానాలు మాత్రమే ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ఇక రాయచోటి నియోజకవర్గ విషయానికొస్తే 14 నెలల్లో మన నియోజకవర్గంలోనే 400 బోర్లు వేసి నీటి సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో నీటి సౌకర్యం కల్పించి ఉంటే హంద్రీనీవా కాలువలో చెట్లు ఏ విధంగా ఉంటాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే సుమారు రూ.400 కోట్లతో టెండర పిలిచేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసు కుంటున్నారన్నారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ కింద 25 వేల ఎకరాలకు సంబేపల్లి, చిన్నమండెం మండలాలకు సంవత్సరం లోపే నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జలజీవన్ మిషన్ పథకం ఫస్ట్ పేజ్లో రాయచోటి నియోజక వర్గంలోని 6 మండలాలలో 840 పల్లెలకు రూ.400 కోట్లతో నీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గాలివీడులో 30 వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా రూ.11 కోట్లతో 29 రోడ్లకు గుంతలు పూడ్చి వేసినట్లు ఆయన గుర్తు చేశారు. అదే విధంగా రాయచోటి వేంపల్లి రోడ్డు పూర్తి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడలేదని గుర్తు చేశారు. వైసిపి దగా కోరులు ఒకరి పేరుతో భూములు ఉంటే ఆ భూములు వాళ్లకు దక్కకుండా కబ్జా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి ఎవరైతే నిజాయితీగా రైతులు ఉన్నారో వారందరికి తిరిగి భూములు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కడప నుంచి పీలేరు వరకు 4 లైన్ల రహ దారులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గువ్వల చెరువు ఘాట్లో కేంద్ర ప్రభుత్వం సహకారంతో సొరంగ మార్గం ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు రాయచోటి నియోజక వర్గంలో 70 కోట్లతో సిమెంట్ రోడ్లు వేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇకపోతే రాయచోటి మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసుల నాయుడు, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మైనార్టీ నాయకుడు షఫీ నాయక్, వైస్ చైర్మన్ మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, జిల్లా బిజేపి అధ్యక్షులు సాయి లోకేష్, పాల ఏకిరుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ నాగేశ్వర నాయుడు, రాయచోటి నియోజక వర్గ టిడిపి యువ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి, బిజేపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాస రాజు, రాయచోటి మార్కెట్ యార్డు చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసుల నాయుడు, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ షఫీ నాయక్, వైస్ చైర్మన్ మల్లికార్జున కమిటీ సభ్యులు, టిడిపి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవన ఎరువులపై రైతులకు అవగాహన



### రాజు కుంట పొలాలలో అధికారులు సుడిగాలి పర్యటన

**చిట్వేలి,మేజర్ న్యూస్ :** నానో ఎరువులు జీవన ఎరువులు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అవసరమని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఆయా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్ ,వెల్లడించారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని రాజు కుంట, చిట్వేలి, గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులని ఒక్క రసాయనిక ఎరువులనే కాక సేంద్రీయ ఎరువులని పచ్చిరొట్ట ఎరువుని జీవన ఎరువుని వాడినప్పుడే పర్యావరణం సురక్షకంగా ఉంటుందన్నారు. భూసారం పెంపొందించుకునేందుకు జనుము పిల్లి పెసర జీలగలు వేసుకోవడం వల్ల 25 శాతం ఎరువులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఘనామృతం జీవామృతం వాడడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని అవగాహన కార్యక్రమంలో రైతులకు వివరించారు. యూరియా కొరత లేదని రైతుల అవగాహన సదస్సులో తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రైవేట్ డీలర్స్ కి కేటాయించడం జరుగుతుందని పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని పంటను బట్టి విస్తీర్ణాన్ని బట్టి యూరియా రైతు సేవా కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, హార్టికల్చర్ అధికారి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



## కుల ధ్రువీకరణ పత్రాల నమోదుకు ప్రతి ఒక్కరు సహకరించాలి



### ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వీఆర్వోలు వీఆర్ఏలు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి కుటుంబ సభ్యులు సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల నమోదు కొరకు వివరాలు తెలియజేయాలని సుండుపల్లి మండల ఎమ్మార్వో మహబూబ్ చాంద్ తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమోటో కుల ధ్రువీకరణ కొరకు ఆధార్‌కార్డురేషన్ కార్డు వివరాలు తెలియజేసిన వారికి ఉచితంగా కుల ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు అలాగే ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న వాళ్లకు విఆర్‌ఏలకు ప్రజలు సహకరించి వివరాలనుతెలియజేయాలనితెలిపారు. ఇదివరకే వీఆర్వోలుఇంటంటేసర్వేనిర్వహిస్తున్నారని తెలియజేశారు.

## టి.కమ్మపల్లి పంచాయతీ రైతులకు సబ్సిడీ డ్రోన్ స్ప్రేయర్ మంజూరు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామ పంచాయతీకి చెందినటువంటి శ్రీ ఆంజనేయ రైతు మిత్ర సంఘానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి సౌజన్యంతో 9,80,000 విలువ చేసే డ్రోన్ స్ప్రేయర్ ను50% రాయితీతో ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పుల్లంపేట మండల ఎం.పీ.డీవో కుమారి జయశ్రీ మాట్లాడుతూ అవగాహన, కార్యదీక్షత ఉన్న రైతులకు ఈ అవకాశం కల్పించినందుకు చాలా సంతోషమని ఈ యొక్క డ్రోన్ ను సక్రమంగాఉపయోగించుకుంటూఅరటి, బొప్పాయి వివిధ రకాల పంటలకి డ్రోన్ సహాయంతో నానో యూరియా, నానో డిఏపి,వివిధ రకాల పురుగు మందులను ఉపరితలం నుండి స్ప్రేయింగ్ చేస్తే మంచి లాభాలు ప్రయోజనాలు కలుగుతాయని, డ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు సేవలు అందించాలని కోరారు. అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి పథకాలను రైతులు గ్రూపులుగా ఏర్పడి ఉపయోగించుకోవాలని దీనివల్ల రైతులకు మంచి సబ్సిడీ లభిస్తుందని, అంతేకాకుండా అవకాశం ఉన్నప్పుడు గవర్నమెంట్ వారు ఇచ్చే ప్రతి ఒక్క సబ్సిడీ పరికరాలను ఉపయోగించుకోవాలని కోరారు. పుల్లంపేట మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో మొట్టమొదటసారిగా మాయొక్క టి.కమ్మపల్లి గ్రామానికి చెందిన రైతులు డ్రోన్ స్ప్రేయర్ తీసుకోవడం చాలా సంతోషమని, రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు,డిప్యూటీ సీ.ఎం. పవన్ కళ్యాణ్ వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు అందించడంలో గాని రైతులకు సబ్సిడీలు,అలాగే యూరియా కొరతలేకుండాప్రత్యేక శ్రద్ధచూపుతున్నారని ముఖ్యంగా రైల్వే కోడూరు తెలుగుదేశంపార్టీఇన్చార్జ్‌ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవశ్రీధర్, రైల్వే కోడూరు తాలూకాను హార్టికల్చర్‌హబ్‌గా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది జగ్గుబాబు, ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ అధికారులు లత, పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బయ్య, హెల్ప్ వేర్ అసిస్టెంట్ స్వాతి, శ్రీ ఆంజనేయ రైతు మిత్ర సంగం సభ్యులు కావుటూరినాగేశ్వరరావు,వర్ధన్నగారిఆంజనేయులు,వెంకటాద్రినాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల ముందు భారత కీర్తిని ఇనుమడింపజేసిన మహనీయుడే శ్రీ స్వామి వివేకానంద

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వామి వివేకానంద విగ్రహానికి బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ అధ్యక్షతన పుష్పాంజలి ఘటించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 132 సంవత్సరాల క్రితం ఇదే రోజు 1893 సెప్టెంబర్ 11వ తేదీన ప్రపంచ మహాసభల్లో భారత దేశ వానిని వినిపించిన రోజు నేడు ఒక సాధారణ వ్యక్తిగా వెళ్లి వారి ఉపన్యాసంతో ప్రపంచ దేశాల ముందు భారత కీర్తిని ఇనుముడింపజేసిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద అని అన్నారు. తన ప్రసంగం మొదటిలోనే అమెరికన్ సోదర సోదరీమణులారా మాకు మీరు ఇచ్చిన మనోపూర్వకమైన స్వాగతాన్ని పురస్కరించుకొని ఈ సమయంలో మీతో మాట్లాడటం నాకు చాలా ఆనందంగా ఉంది ప్రపంచంలోని అత్యంత ప్రాచీన ఎతి సంప్రదాయం తరఫున మీకు నా అభివాదాలు సమస్త మతాలకు సమస్త ధర్మాలకు తల్లి అన్న దగ్గర సనాతన ధర్మం పేరా



మీకు నా అభివాదాలు నానాజాతులతో నానా సంప్రదాయాలతో కూడిన భారతదేశ జనం తరపున మీకు నా అభివాదాలు అంటూ తన ప్రసంగాన్ని కొనసాగించి ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసే విధంగా అనర్గళంగా తన ప్రసంగాన్ని పూర్తిచేయడం ఏదైతే ఉందో సెప్టెం బర్ 11న దాన్నిగుర్తు చేసుకుంటూ దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం వైస్ ప్రిన్సిపల్ నర్సయ్య బిజెపి రాష్ట్ర అధికార ఓబిసి ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు బీజేపీ సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహణ



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం నందు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఎంఈఓ చక్రధర్ రాజు .నాగా తిరుమల రావు పుల్లంపేట ఎంఆర్సి నందు సమావేశం నిర్వహించారు. పుల్లంపేట మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనే మండల స్థాయి క్రీడా పోటీలుసెప్టెంబర్ 15: కొత్తపేట జెడ్‌పిహెచ్‌యస్ స్కూల్ క్రీడ ప్రాంగణంలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బ్యాడ్మింటన్ చెస్ పోటీలు నిర్వహించ బడతాయి. సెప్టెంబర్ 16 తారీకున అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడతాయి. మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాలురు మరియు బాలికలు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులు. ఈ పోటీల ద్వారా జిల్లా స్థాయి పోటీలకు మండలానికి ప్రాతినిధ్యం వహించే జట్లు ఎంపిక చేయబడతాయి. ఈ సమావేశంలో మండల స్థాయి పీడీలు చంద్రకుమార్ సాయిరాం. కనకదుర్గ పిఈటి అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎక్యూవీహెచ్ - 2025 పోటీలలో ఆదిత్య విద్యార్థుల బృందం ప్రతిభ

### - అభినందించిన కళాశాల యాజమాన్యం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరంబి.టెక్‌చదువుతున్న విద్యార్థులు బుధవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,తిరుపతిలో జరిగిన ఎక్యూవీహెచ్-2025 సెమీ ఫైనల్‌లో పాల్గొన్నారు. ఇందులో ఒక టీమ్ ఎక్యూవీహెచ్915 విభాగంలో రన్నర్లుగా ఎంపికై రూ.5 వేల నగదు బహుమతి పొందారు. ఈ సందర్భంగా అందులో పాల్గొన్న 11 మంది విద్యార్థులని కళాశాల యాజమాన్యం ఆర్.రామ్మోహన రెడ్డి,ఎం.నాగమల్లా రెడ్డి అభినందించారు. అలాగే కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డివిద్యార్థులనిప్రత్యేకంగాఅభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడుపెయ్యల,ఎస్పిఓసీడాక్టర్ పి.గంగా ధరరెడ్డి, మెంటార్ డాక్టర్‌కె.శ్రీలలిత,హెచ్.ఓ.డీలు,అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** బాగంపల్లి మరియు జి రెడ్డివారిపల్లి గ్రామాలలో యూరియా పైన రైతులకు అవగాహన కార్యక్రమము ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా మండల వ్యవసాయ అధికారి తెలియజేస్తూ రైతు సోదరులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, మనకు సహజ సిద్ధంగా దొరికేటువంటి వేపాకు,కానుగాకు, జిల్లేడు కొమ్ములు వీటి అన్నింటిని కూడా భూమిలో కలియ దున్నేసి భూమి యొక్క సారవంతాన్ని పెంచుకోవచ్చు. అదేవిధంగా భూమిలో పోషకాలను కూడా సమతుల్యం పరుచుకోవచ్చు. యూరియా అధికంగా వాడడం వల్ల భూసారం క్రమంగా తగ్గిపోయి,భూగర్భ జలాలు, నీటి వాగులు కలుషితం అవుతాయని, పంటలకు చీడ పీడలు ఉధృతి అధికంగా ఉంటాయని రైతు సోదరులకు తెలియపరచడం జరిగింది. కావున మనకి అందుబాటులో ఉండే జీవన ఎరువులు గాని, పచ్చ రొట్టె ఎరువులు గాని, సేంద్రియ ఎరువులు గాని ఉపయోగించుకుని పంటలలో మెరుగైన అధిక దిగుబడులు సాధించుకోవాలి రైతులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ , మండల వ్యవసాయ అధికారి , మండల అభివృద్ధి అధికారి , ఏపీ సిఎన్ ఎఫ్ సిబ్బంది, ఆర్ఎస్కే సిబ్బంది, రైతులు మొదలగువారు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలపరిధిలోని అనంతరాజంపేట గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురువారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సాయి బాబాకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేశారు అనంతరం భారీ కేక్ కట్ చేసి ఎంపీ మిథున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసి రత్నమ్మ, ఎంపిటిసి మల్లి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు హరిక్రిష్ణ రెడ్డి, మాధవరం పోడు సర్పంచ్ క్రిష్ణరెడ్డి,రాఘవరాజు పురం సర్పంచ్ రమణ, జిల్లా కోప్షన్ సభ్యులు అన్వర్ బాషా అనంత రాజంపేట మణి, షేఫీ, కోడూరు ఉపసర్పంచ్ తోట సాయి, రఫ్, కరీముల్లా, పవన్, ఇర్ఫాన్,మణి,అజం,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కలకడ మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను కలకడ లో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎంపీ జన్మదినం పురస్కరించుకొని కలకడ వైఎస్సార్సీపీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డి వ్యాపార సమూయోధాయం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. హ్యాపీ బర్తడే మిథున్ అన్నా అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ మేధావుల వర్గం అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి. వైయస్సార్సీపి నాయకులు షావత్ అలీ ఖాన్,జిలాని భాష, మాధవరెడ్డి,,శివారెడ్డి,లక్ష్మన్న, రామానుజులు, నరసింహులు, నటరాజ్, జాఫర్,మాతం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కలికిరి మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కలికిరి బీడీ కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, షేక్ హనీఫ్ లు కేక్ కట్ చేసి అందరితో కలిసి పంచుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి కేక్, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ప్రజలకు మిథున్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని ఆయన ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా పట్టుబట్టి, అభివృద్ధి పనులు తీసుకురావడంలో విశేష కృషి చేస్తున్నారని, ముఖ్యంగా రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్యా రంగాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజల నమ్మకం, ఆదరణతో ఆయన రాజకీయ ప్రస్థానం మరింత బలపడుతుందని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నశేఖర్ రెడ్డి, మధు రెడ్డి, ఎస్టిడి హరి, వెంకటపతి, శివాజీ, రామచంద్రారెడ్డి, మహేంద్రరెడ్డి, జయచంద్ర, శామ్యూల్, సుభహాన్, జావీద్, మిలటరీ ఫిరోజ్, జాకీర్ తదితర వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు



**వాల్మీకిపురం,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు గురువారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో మైనారిటీ నాయకులు ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వేధింపులలో భాగంగా తప్పుడు లిక్కర్ కేసులో అక్రమంగా అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్.హబీబ్ బాషా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,మైనారిటీ నాయకులు కల్లూరు అలీ భాయ్,ఆబిద్,రియాజ్,కలకడ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

– ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని గల మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు గురువారం (ఇంజనీరింగ్ ఎలేవేట్స్ అండ్ ఎన్లైటెన్స్) అనే అంశంపై విద్యార్థులకు రెండు రోజులపాటు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడులోని కే.ఎస్ రంగస్వామి కాలేజీ ఆఫ్ టెక్నాలజీ,అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి,డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పరిశోధన ప్రపంచవ్యాప్తంగా వేగవంతమవుతున్నందున,మనం జీవించే మరియు పనిచేసే విధానాన్ని నేర్చుకోవడం,స్వీకరించడం మరియు మార్చగల సామర్థ్యం గల మేధో వ్యవస్థలను అబివృద్ధి చేయడంలో సంస్థలు మరియు పరిశోధకులు ముందంజలో ఉన్నారన్నారు. సాఫ్ట్ స్కిల్స్,టెక్నికల్ స్కిల్స్ మరియు లీడర్షిప్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా గ్లోబల్ అవకాశాలను వినియోగించుకోవచ్చునని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని,ఈ టెక్నాలజీలు ఆరోగ్యరంగం, ఆటోమేషన్,ఫైనాన్స్,డేటాసైన్స్,సైబర్సెక్యూరిటీ, రోబోటిక్స్ వంటి అనేక రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నాయనిపేర్కొన్నారు. భవిష్యత్తులోఉద్యోగావకాశాలు ఎక్కువగా ఈ సాంకేతిక రంగాలలోనే విస్తరించనున్నాయని,విద్యార్థులుప్రోగ్రామింగ్ నైపుణ్యాలు,డేటాఅనాలిటిక్స్పరిజ్ఞానం, సమస్యల పరిష్కార దృక్పథాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్,విభాగాధిపతిడాక్టర్పద్మ,కో–ఆర్డినేటర్ శాయిూజ్ అహమ్మద్,విద్యార్థులు పాల్గొన్నారు.



# ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ జెడ్పీటీసీ బుజ్జమ్మ:

**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో కొంత మంది కోడూరు చెందిన మహిళలు ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో పసుపు కండువా కప్పుకున్న మాజీ జెడ్పీటీసీ బండారు సుభద్రమ్మ అలియాస్ బుజ్జమ్మ, వనజాక్షమ్మ , బట్ట సీత కోడూరు టౌన్కు చెందిన పలువురు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ బండారు సుభద్రమ్మ అలియాస్ బుజ్జిమ్మ ,హస్తి వనజాక్షమ్మ బట్ట సీత లు తెలుగుదేశం పార్టీ పట్ల వారు విశ్వాసం వ్యక్తం చేస్తూ టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ తరపున రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్,కడప డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి వారికి పసుపుకండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా శ్రేయస్సుకై పరితపించే నాయకుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

– వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా ప్రశంసలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** వర్ధమాన రాజకీయాలలో ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అని వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు. గురువారం 14వ వార్డులో తన సతీమణి కౌన్సిలర్ షేక్ షబానా ఆధ్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ దండాల రవిచంద్రా రెడ్డి, రమాదేవి, యువ నాయకులు షేక్ సయ్యద్, షమతాజ్, మహమ్మద్ షామీర్,రజియా,కమాల్ ఖాన్,ఇంతియాజ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఏ కరీముల్లా మాట్లాడుతూ తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నుండి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని మూడుసార్లు రాజంపేట ఎంపీగా విజయం సాధించారన్నారు. అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ అభివృద్ధి కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఆయన సమర్థతను గుర్తించి లోక్ సభ ప్యానల్ స్పీకరుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనతి కాలంలో రాష్ట్ర, దేశ రాజకీయాలలో ఎంపీ మిథున్ రెడ్డి తనదైన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి ఆయన ముందుకు సాగుతున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఏపీ లిక్కర్ స్కాంలో ఎంపీపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజా అభిమానం నుండి పెద్దిరెడ్డి కుటుంబాన్ని దూరం చేయలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,14వ వార్డు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం హైదరా బాద్ శంషాబాద్ విమానాశ్రయం విఐపి లాంజ్ నందు వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ,నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పుష్ప గుచ్ఛం అందజేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా రైల్వేకోడూరు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి లు ఆదేశాల ప్రకారం రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసినా అనంతరం వైఎస్ఆర్సిపి, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు డైరెక్టర్లు, కార్యకర్తలు నాయకులందరూ కలిసి మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, అన్వర్ భాష, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మెన్ సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



బి.కొత్తకోట,మేజర్‌న్యూస్: పట్టణంలోని బైపాస్ రోడ్డులోని స్థానిక నగర పంచాయతీ కార్యాలయం సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో బి.కొత్త కోట పట్టణం,బలిజ వీధికి చెందిన మొహమ్మద్ తీవ్ర గాయాల పాలయ్యాడు.గమనించిన స్థాని కులుహుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వా సుపత్రికితరలించారు.పరిస్థితి విషమించడంతో మెరుగైనచికిత్సనిమిత్తం తిరుపతికి తీసుకెళ్లా లనిప్రభుత్వఆసుపత్రివైద్యులు సూచిం చారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆడపూరు గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన చైర్మన్



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం ఆడపురు గ్రామం నందు ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల ను పాఠశాల చైర్మన్ మురళి గురువారం తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్ల లకు తయారు చేస్తున్న ఆహార పదార్ధా లనుఅక్కడఉన్న కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు నాణ్యమైన విద్యా వసతులు కల్పనను స్కూల్ అధికారులు సిబ్బంది ఎక్కడ భంగం కలిగే విధంగా చూడరాదని సూచనలు జారీ చేశారు. స్కూల్లోని ఆహార తయారీ విభాగం నందు ఉన్న వారు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

## ఎంపీడీవో రామచంద్రకు డిడిఓగా పదోన్నతి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : సంబేపల్లి ఎంపీడీవోగా పని చేస్తున్న రామచంద్రకు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డిడిఓ)గా పదోన్నతి కల్పిస్తూ కమిషనర్‌నుండిఉత్తర్వులు అందాయి. ఉత్తర్వుల మేరకు గురువారం సంబేపల్లిలో రిలీవ్ అయ్యారు. శు క్రవారంకుప్పండివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో కుప్పం సుండు పల్లి సంబేపల్లి తదితర మండలాలలో ఎంపీడీవోగా తమ సేవలను అందిం చారు. పదోన్నతి పై వెళుతున్న రామ చంద్ర ను సంబేపల్లి ఎంపీడీవో కార్యా లయం సిబ్బంది అభినందించారు.

# ప్రెస్‌మీట్‌లో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే



తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు టిడిపి కార్యాలయంలో గురు వారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్‌మీట్‌లో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే అని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా దూషించడం తగదని అన్నారు.అన్నా క్యాంటీన్ మొదలు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఒకటవ తేదీ పెన్షన్, మెగా డీఎస్సీ, పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణం, మహిళలకు ఉచిత ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ఆదుకోవడం, అన్నదాత సుఖీభవ, ఆరోగ్యశ్రీ వర్తించని నిరుపేదలకు సీఎం సహాయనిధి ఇన్ని చేస్తుంటే నీ కళ్ళకు కనపడలేదా జగన్మోహన్ రెడ్డి నువ్వు ఏనాడైనా సిత్తశుద్ధితో రాష్ట్ర అభివృద్ధిని గానీ, ప్రజలకు మేలు చేయడం మర్చిపోయి ధనార్జనే ధ్యేయంగా.. మీ వైసీపీ ప్రభుత్వంలో లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రం అభి వృద్ధి నోచుకోక ప్రజాస్వామ్యానికి పంగనా మాలు పెట్టి ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులను భయ భ్రాంతులకు గురిచేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అభివృద్ధి అంటే తెలియని నువ్వు ప్రజలే కాదు ప్రపంచం మెచ్చిన విజనున్న సీనియర్ లీడర్ చంద్రబాబునివ్యక్తిగతంగాదూషించడంనీ దిగజా రుడు రాజకీయానికి నిదర్శనం అని అన్నా రు. అనంతపురం సూపర్ సిక్స్ సభ విజయ వంత మైందని అభివృద్ధి, సంక్షేమాన్ని వైసీపీ ఓర్వు కోలేక పోతోంది.పాత వీడియోలతో వైసీపీ దుష్ప్ర చారం చేస్తోంది.జగన్ హయాంలో మెడికల్ కాలేజీలు ఎలా నిర్మించారో అందరం చూశాం. జగన్ హయాంలో కోవిడ్ వస్తే, మీ మంత్రులే పొరుగు రాష్ట్రాలకు పరిగెత్తారు.చంద్రబాబు హయాంలో 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు.ఉచిత బస్సు పథకం మీ హయాంలో ఉచితమే లేదు కదా..? ఇప్పటి వరకు 5 కోట్లమంది ఉచిత బస్సు ప్రయాణం చేశారు.ఒక్క ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రాన్ని లూటీ చేశావు.. మరో 20 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వమే రాష్ట్రంలో ఉంటుంది.ప్రతి కుటుం బానికి నేడు సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయి,జగన్151 సీట్లను11 సీట్లకు తెచ్చుకున్న పరిపాలనాదక్షుడు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని 30 ఏళ్ళ వెనక్కి తీసుకెళ్లారు.మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. అమరావతి, పోలవరాన్ని జగన్ నాశనం చేశారు.జగన్ అవినీతి పాలనకు భిన్నంగా కూటమి పాలన చేస్తోంది అని విలేకరుల సమావేశంలో తెలిపారు .ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వ కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కె.వి.రమణ, పార్లమెంట్ మహిళా కార్యదర్శి గంగాదేవి, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రామాంజులు, మాజీ ఎంపీటీసీ రవిచంద్ర, చాంద్ బాషా, నాయకులు శ్రీని వాసులు, కట్టా హరి, భాస్కర్ రెడ్డి, రెడ్డప్ప, రమణ మూర్తి, గాలి నారాయణ, మునుస్వామి అశోక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని హైదరాబాదు లోని ఆయన స్వగృహంలో పండుగ వాతావరణం నెలకొంది.రాష్ట్రం నలుమూలల నుండి వైసీపీ శ్రేణులు తరలి వచ్చాయి.ఈ నేపథ్యంలో గురువా రం అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం నుండి వైకాపా మేధావుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వి.యస్.రెడ్డి,సీనియర్ నాయకులు యల్. రఘు నాథరెడ్డి,వైకాపా గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జునలు పుష్ప గుచ్చాలతో ఎంపీని ఘనంగా సత్కరించి పుట్టిన రోజుశు భాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్తమాన రాజకీయాల్లో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఓ సంచలనమన్నారు.ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే నాయ కుడని కొనియాడారు.పెద్దిరెడ్డి కుటుంబానికి రాజకీయాల లో దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు ఉం దని,వారిపై అంతులేని ప్రజాభిమానమే ఇందుకు నిదర్శనమ న్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన



భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని,అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలాత్వరగాబయటపడాలని ఆకాంక్షించారు.

## మాధవరం పోడు కుశల్ రాజుకు ఆర్థిక సహాయం : ముక్కా వరలక్ష్మమ్మ



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న ముక్కా రూపానంద రెడ్డి కుటుంబం ఆక్సిడెంట్ బాధితుడికి సొంత నిధులతో లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసిన ముక్కా వర లక్ష్మమ్మ కుశల్ రాజు కుటుంబానికి టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ అండగా నిలిచారు. స్థానిక మండలం మాధవరం పోడు చెందిన శంకర్ పల్లి కుశల్ రాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో తన కాలు కోల్పోయి వారి పరిస్థితిని గమనించిన నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ తమ సొంత నిధుల నుంచి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉండటం మా బాధ్యత కుశల్ రాజు త్వరగా కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు ముక్కా వం లక్ష్మమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.



## ధాత్రి ఫౌండేషన్ ఆనంద నిలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ఎల్.వి.ప్రసాద్ ఐ ఆసుపత్రి వైద్యులచే ప్రజలకు కంటి పరీక్షలు

మదనపల్లె,మేజర్‌న్యూస్ : ధాత్రి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఆనంద నిలయం నందు ఎల్.వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వైద్యబృందంచే ఉచిత కంటి వైద్య శిబిరాన్నిగురువారంనిర్వహించారు. ఈ కార్యక్రమా నికి బీ.కే పల్లి,చంద్ర కాలనీ,తట్టివారి పల్లి, బి.ఎన్ రెడ్డి కాలనీ ప్రాంత వాసులు సుమారుగా 130 మంది హాజరై ఉచితం కంటి పరీక్షలను చేసుకు న్నారు.కంటిలో సమస్యలు తీవ్రంగా ఉన్న పలు వురికివైద్యులుసలహాలుఅందజేయడం జరిగి ంది.ఆపరేషన్ అవసరమైన వారికి మదనపల్లె పట్టణం బెంగుళూరు రోడ్డు ఎల్వి ప్రసాద్ ఐ హాస్పి టల్ నందు ఉచితంగా చేయడం జరుగుతుందని ఎఫ్ఎస్ఓ సాంబశివ, టెక్నీషియన్ శ్రావణిలు తెలిపారు.గతంలోను ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.వారిలో 23 మంది ఉచితంగా కంటి ఆపరేషన్లను చేయడం జరిగిం దన్నారు. నేడు వారందరూ మెరుగ్గా చూడగలుగు తుండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా




ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారికి ధాత్రీ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి ప్రత్యేక కృత జ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో ధాత్రీ టీం,ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

# కన్నులపండుగలా ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

– పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసిన ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ – హాజరైన పార్టీ పరిశీలకులు నూతనకాలువ అనిషా రెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లి పట్టణం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం ఎదుట ఘనంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.గురువారం పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ నియోజకవర్గం పరిశీలకులు అనిషా రెడ్డి,మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి,మాజీ ఎపిఎండిసి చైర్మన్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు షమిమ్ అస్లాం మరియు పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధికి ఎంపీ సహకారం ఎనలేనిదని కొనియాడారు. అలాగే మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మిథున్ రెడ్డి చూపించిన చొరవ అభినందనీయమని కితాబునిచ్చారు.ఇందులో ముఖ్యంగా మదనపల్లికిమెడికల్ కళాశాల తీసుకు రావడం,కేంద్రియ విద్యాలయం మంజూరు చేయించడం, అనంతపురం నుండి మదనపల్లి మీదుగా తిరుపతికి నాలుగు లైన్లు రహదారి నిర్మాణంతోపాటు మదనపల్లికి తలమానికమైన బిటి కళాశాలను యూనివర్సిటీ చేయడంలోను ఆయన చూపించిన శ్రద్ధ ప్రత్యేకమైనన్నారు.ఆయన చేసిన సేవలను ప్రజలు గుర్తించి ప్రతి ఎన్నికలలోను అండగా నిలిచారని గుర్తుచేశారు.పియంఆర్ఎస్ క్రింద కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు .ప్రజలకు,నాయకులు ఎలాంటి కష్టం వచ్చిన నేనున్నానని భరోసానిస్తున్న వ్యక్తి ఎంపీ మాత్రమేనన్నారు.అక్రమ మద్యం కేసు నుండి కడిగిన ముత్యంలా త్వరలో బయటకి వస్తారని, శ్రీవారి ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవడంతోపాటు ఉన్నత పదవులను అలకరించారని పేర్కొన్నారు.పార్టీ నియోజకవర్గం పరిశీలకులు అనిషా రెడ్డి,మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు షమిమ్ అస్లాంలు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యం,దీర్ఘాయుష్షుతోమరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులుకౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్,పాల్ చంద్రశేఖర్,రాజేష్,సుగుణఆంజనేయులు,డిష్ రామకృష్ణా రెడ్డి,రామిశెట్టి శివయ్య,వైస్ ఎంపీపీ డిస్ రమణ,అనంతమునిశేఖర్,క్రిస్టియన్ మైనార్టీ నాయకులురాజేష్,మయూరి రెడ్డి,శారదా రెడ్డి, కొత్తపల్లి మహేష్‌బాబు,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,3వ వార్డు నూరుల్లా, రమణ, ఇర్ఫాన్,వినుతా భాయి,శ్యామలతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్సీ, డిఏలు అమలు చేయకపోతే ఉద్యమాలకు సిద్ధమవ్వాలి

రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు వై. సుబ్రహ్మణ్యం రాజు – ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ నాయకుల సభ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నాయకులు పుల్లంపేట మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై సభ జరిపి, ప్రభుత్వంపై కటువట్టిన వ్యాఖ్యలు చేశారు.ఈ సభలో ఉపాధ్యాయులు వేతన సవరణ కమిషన్ (పిఆర్సీ) మరియు పెండింగ్లో ఉన్న డిఏల గురించి నోట్లు అందించారు. వీటిని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై. సుబ్రహ్మణ్యం రాజు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన వై. సుబ్రహ్మణ్యం రాజు, “కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులసమస్యల్ని పరిష్కరిస్తామని వాగ్దానం చేసింది. అయితే, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఇంతవరకు పిఆర్సీని అమలు చేయలేదు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు” అని ఘాటుగా విమర్శించారు.“సంక్షేమ పథకాలకు ఉన్న డబ్బు ఉపాధ్యాయుల డిఏల చెల్లింపులకు లేదా?” అని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆయన, “ఉద్యోగ ఉపాధ్యాయులు లేకుంటే సంక్షేమ పథకాలు ఎలా అమలవుతాయో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలి” అని డిమాండ్ చేశారు.పిఆర్సీ అమలు ఆలస్యమైతే కనీసం30% మధ్యంతర భృతినైనా ప్రకటించాలని, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి కలిగించే కొత్త విధానాలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ చూపకపోతే, “ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధపడాల్సిన సమయం ఆసన్నమైంది” అంటూ ఆయన పోరాట పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా, మండలంలోని అనేక మంది ఉపాధ్యాయులు ఎస్టీయూలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి. నరేంద్రనాథ్, ప్రసాద్ రెడ్డి, ఎస్ ఎండీ గౌస్, సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి. సిద్ధయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

# ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

– హాజరైన వైకాపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం వైసిపి అన్నమయ్య జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ అహ్మద్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడంతో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయం చేకూర్చిన వైసిపి యువత,వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి ఎంపీ మిథున్ రెడ్డి అని కొనియాడారు.గతంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన రక్తదాన శిబిరాల నిర్మించామని ప్రజల నుంచి ఇంతటి విశేష స్పందన లభించడం ఆనందకర మని 106 మంది రక్తదాన చేయడం హర్షణీయమన్నారు.బి.కొత్తకోట జ్యోతి బస్టాండ్ వద్ద జరిగిన ఈ రక్తదాన శిబిరంలో 106 మంది రావడం ఎంపీ మిథున్ రెడ్డిపై రోజురోజుకు పెరుగుతున్న అభిమానానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి,వైసీపీ పట్టణం కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ,ఎంపీటీసీ రామసబ్బారెడ్డి, ఎంపీటీసీ నాగార్జున రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి,సర్పంచులు రఘునాథ్, సుబ్బిరెడ్డి, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచ సురేందర్ రెడ్డి,కో-ఆప్షన్ మెంబర్ నాసర్,కంచి శ్రీకాంత్ రెడ్డి మాజీ సచివాలయం కన్వీనర్ అంజమ్మ,ముజీర్‌షేక్,తుమ్మగింజలజనార్ధన, జి.చాంద్ భాషా, బీసీ కాలనీ బావజాన్,మా రెడ్డి అశోక్ రెడ్డి, సంకుసబ్జీ,వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష,రెడ్డిశ్వర్‌రెడ్డి,రాయల్‌సలీం,నరసింహ నాయుడు, బసిరెడ్డి,నక్క సంతోష్, శెట్టిపల్లి రమేష్ రెడ్డి, నరసింహనాయుడు, సద్దాం, జయ,రఫీ, అశోక్, ప్రదీప్ రాయలసీమ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



# దూదేకుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తా

రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు అన్నారు సిద్ధవటం మండలం మాధవరం, 1 గ్రామంలో తన నివాసంలో గురువారం రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన డాక్టర్ వీరభద్రుడు పత్రికా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేత్రుత్వంలో దూదేకుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని సిద్ధవటం లోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులకు గ్రామ శివారులో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ తొలగింపు, మాచుపల్లి, పెన్నా నదిలో వంతెన నిర్మాణ పనులుకడపాయపల్లెగ్రామంలో పెన్నా నది తీర ప్రాంతంలో రైతుల భూములు కోతకు గురైన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నేతృత్వంలో సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు కూటమి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా పార్టీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు తెలిపారు.

## జేఎన్టీయూ కళాశాల అప్కాస్ ఉద్యోగుల సంఘం నియామకం



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి జేఎన్టీయూలో పనిచేస్తున్న అప్కాస్ ఉద్యోగుల సంఘము నూతన నియామకం జరిగింది. గురువారం సభ్యులందరూ సమావేశం నిర్వహించి అధ్యక్షుడిగా షేక్.రియాజుల్లా(పండు) నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప అధ్యక్షురాలిగా డి.పద్మజ, ట్రేజరర్‌గా యస్.ఇనాయతుల్లా, ప్రధాన కార్యదర్శిగా డి.రవీంద్ర కార్యదర్శి గా యం.సిద్దయ్య లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ ఉద్యోగాలలో జరుగుతున్న అనేక మార్పులు మరియు ఉద్యోగ భద్రత వంటి అంశాలను తీవ్రంగా చర్చించడానికి ఈ సమావేశం నిర్వహించి ప్రెసిడెంట్ ను ఎన్నుకోవడం జరిగిందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కాలేజ్ ఆప్కాస్ సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## సేంద్రీయ, నానో ఎరువులను రైతులు వినియోగము అలవరచుకోవాలి

**రామాపురం మేజర్‌న్యూస్:** రైతులు సేంద్రియ నానో ఎరువుల వినియోగంఅలవర్చుకోవాలని డిఆర్సి ఏవో ప్రభావతమ్మ అన్నారు. మండలంలోని శుద్ధ మల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో గురువారం సేంద్రీయ నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సునిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని, అందుకే రైతులు సేంద్రీయ, నానో, జీవన ఎరువులను వినియోగించాలని సూచించారు. మండలం లో యూరియా కొరత లేదన్నారు.పంట పెట్టిన ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా వుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి రైతు భరోసా ఇంచార్జ్ రేఖ , రైతులు పాల్గొన్నారు.



# క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమి పూజ



- రూ.23.75 కోట్లతో యూనిట్ నిర్మాణం
- రూ.16.65 కోట్లతో మూడు అంతస్తుల భవనాలు
- రూ.7.15 కోట్లతో పరికరాల ఏర్పాటు
- డిసెంబరు లోపు 14 క్రిటికల్ కేర్‌లు పూర్తి
- కర్నూలులో రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ సెంటర్ పూర్తి
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రధానమంత్రి ఆయుష్మన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్టక్చర్ మిషన్ పథకంలో భాగంగా రాష్ట్రానికి 5 క్రిటికల్ కేర్ బ్లాక్ లు మంజూరు అయితే అందులో మన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు కావడం, అందుకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేసిన కృషి ఆమోఘం అని చెప్పవచ్చును. ఈ క్రమంలో గురువారం నాడు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 బెడ్లతో అత్యాధునిక క్రిటికల్ కేర్ ఐసియు విభాగం ఏర్పాటు చేసేందుకు మంత్రులు సత్యకుమార్ యాదవ్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి ఆలయ అర్చకులు మంత్రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాయచోటి ఏరియా ఆసుపత్రికి అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ కేటాయించడంతో రాయచోటి చరిత్రలో ఓ చిరస్మరణీయ ఘట్టంగా నిలిచి పోనున్నది. ఈ క్రిటికల్ కేర్ లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రమాదాలకు గురైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న వారికి ఈ క్రిటికల్ కేర్ లో మెరుగైన చికిత్సలు అందుతాయి. అనంతరం మీడియా సమావేశంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుమారు రూ.24 కోట్లతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను వచ్చే సంవత్సరం లోపు పూర్తి చేసి పేద ప్రజలకు ఆధునిక వైద్యం అందిస్తామన్నారు. రూ.16.65 కోట్లతో 45వేల చదరపు అడుగులలో మూడు అంతస్తుల భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ క్రిటికల్ కేర్ లో రూ.7.15 కోట్లతో పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో 14, ప్రస్తుతం 10 మొత్తం కలిపి 24 క్రిటికల్ కేర్ యూనిట్లు మంజూరు చేసి రూ.605 కోట్ల నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. రూ. 240కోట్లు నిధులు రాష్ట్ర వాటా కింద ఇవ్వాల్సిఉండగా కేవలం రూ.38 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుని ఒక్కటి కూడా నిర్మించకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అనే చందంగా తయారందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ క్రిటికలకేర్ యూనిట్లను పూర్తి చేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ లోపు 14 క్రిటికల్ కేర్ యూనిట్లను పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. క్యాన్సర్ రోగులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వం క్యాన్సర్ రోగులను విస్మరించి క్యాన్సర్ సెంటర్ ను వదిలేస్తే కూటమి ప్రభుత్వం రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ సెంటర్ ను కర్నూల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2022, 2023 సంవత్సరంలో 73 వేల క్యాన్సర్ కేసులు నమోదు అయితే అందులో 42వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం క్యాన్సర్ పై దృష్టి పెట్టి క్యాన్సర్ కు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా విశాఖపట్టణంలోని కెజిహెచ్ లో కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్, కాకినాడలో కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్, గుంటూరులో లెవల్ 1 క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా కూటమి ప్రభుత్వం క్యాన్సర్ ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కోటి 43 లక్షల మందికి రూ.25 లక్షల వరకు ఉచితంగా అధునిక వైద్యం అందించడం జరుగుతుందన్నారు. రాయచోటిలో భూమి పూజచేసిన క్రిటికల్ కేర్ ను 10 నెలల్లో పూర్తి చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్య అందిస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల నుంచి 100 పడకలు అయ్యేందుకు సుమారు 35 సంవత్సరాలు పట్టిందన్నారు. ప్రస్తుతం 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత పట్టణం రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ క్రిటికల్ కేర్ యూనిట్ కు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ భూమి పూజ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను సంవత్సరం లోపు పూర్తి చేస్తామని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులకు తీసిపోని విధంగా ఎక్కడ రాజీ పడకుండా ఆసుపత్రిని నిర్మించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ డెవిడ్ సుకుమార్, సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డాక్టర్లు కోటేశ్వరి, వెంకట శివ, అనిల్ కుమార్, రాయచోటి నియోజక వర్గ టిడిపి యువనాయకులుమండిపల్లిలక్ష్మీప్రసాద్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమలఖాదర్‌వలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటిసభ్యులు,టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





**ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రులు**...రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు గురువారం నాడు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ వైద్య సేవలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులలో తనిఖీ చేస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలని డాక్టర్లకు సూచించారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఎవ్వరు నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. అదే విధంగా రెండు 108 వాహనాలనుమంత్రులుప్రారంభించారు. 108 వాహనంలో అన్ని పరికాలు ఉన్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆరోగ్య మంత్రికి పలు వినతి పత్రాలు సమర్పించారు.



# చిట్వేల్ బజారు – కుక్కలతో బేజారు



సామాజిక కార్యకర్త ఇంతియాజ్ అహ్మద్

**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేల్ పట్టణంలో వీధి కుక్కలు గుంపులుగా వీరవిహారం చేస్తుండడంతో చిన్నారుల తల్లిదండ్రులు,వాహనదారులు, వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నార నీ చిట్వేలికి చెందిన సామాజిక కార్యకర్త ఇంతియాజ్ అహ్మద్, ఆవేదన వెల్లడించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువులకు ధైర్యంగా పంపించలేని పరిస్థితి, వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ విష జ్వరాలు, గ్రామీణ ప్రాంతాల నుండి చిన్నారులను తీసుకుని ఆసుపత్రులకు రావాలన్నా గుంపులు గుంపులుగా పరుగులు తీస్తున్న కుక్కలను చూసి భయాందోళన చెందుతున్నారు. నడి బజారులో కుక్కల పరుగులు వాహనదారులు కింద పడడం నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. ఎక్కడెక్కడో కుక్కల దాడులు చిన్నారులపై, మహిళలపై జరుగుతున్న సన్నివేశాలు సోషల్ మీడియాలో చూసి భయం ఇంకా ఎక్కువైంది. గత కొన్ని నెలలుగా వ్యాపారాలు చాలా చతికిల పడ్డాయి, కిరాయిలు, పన్నులు కట్టడానికి షాపు యజమానులు నానా ఇబ్బందులు పడుతున్నారు, వినాయక చవితి వచ్చింది, ఇక పండుగల సీజన్ మొదలయ్యింది , ఏదో నాలుగు రాళ్లు సంపాదించుకోవచ్చు అని ఆశతో చిట్వేలి మెయిన్ బజార్లో దుకాణదారులు ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో మరోవైపు కుక్కల ఘికారాల భయం ప్రజలను కలవరపెడుతోంది. "ఎప్పుడు ఎక్కడ కరుస్తాయోనన్న భయం బజారుకు రాకుండా కొను గోలుదారులను ఆపేస్తోంది" అని వ్యాపారులు వాపోతున్నారు. షాపుల షట్టర్ల వద్ద కుక్కల మలమూత్రాలు ఎక్కువైపోయాయి. పొద్దున్నే దుకాణదారులు షాపు వద్దకు వచ్చి షట్టర్ ఎత్తాలంటే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.గత కొద్ది నెలల క్రితం ఒక చిన్నారి బాలుని మర్మాంగాల వద్ద కుక్క కరవడంతో ఆసుపత్రి పాలై ఎంత అవస్థ పడ్డాడో ఆ ఘటన ఇప్పటికీ ప్రజల కళ్లముందే ఉంది. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకముందే, సంబంధిత శాఖవారు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు. వాతావరణం లో జరుగుతున్న మార్పులు,వర్షాల కారణంగా ఎక్కడ పట్టిన జలుబు, దగ్గు, విష జ్వరాలతో ఆసుపత్రులన్ని కిటకిటలాడుతున్నాయి. వర్షపనీరు వెళ్లడానికి సరైన మార్గము లేక, నివాస గృహాల వద్ద మురికి నీరు నిలువ ఉన్నచోట ఆ బురద నీటిని మరలించే ప్రయత్నం గానీ లేదా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, అదేవిధంగా ఈ కుక్కలు బెడద నుండి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే పరిస్థితి రాకముందే వీధి కుక్కలనుదగ్గరగాకాకుండాఎక్కడైనా దూర ప్రదేశాలలో విడిచిపెట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి". పరిస్థితులు చేయి దాటిపోయి మరలా కుక్కల దాడికి ఎవరో ఒకరు కుక్కల దాడికి గురికాకముందే త్వరగా స్పందించాలని దుకాణాదారులునివాసగృహాలవద్ద మహిళలు వేడుకుంటున్నారు. గత కొన్ని నెలల క్రితం చిట్వేలి గ్రామపంచాయతీ వారు కుక్కలను పట్టి వదిలారు. తిరిగి మరల గుంపులు గుంపులుగా ఎలా వస్తున్నాయో అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. పంచాయతీరాజ్ ఉన్నత స్థాయి అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చిట్వేలి పట్టణంలో కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.



## కదిలించిన నేటి దిన పత్రిక సూర్య కథనం

### డ్రైనేజీపై ప్రత్యేక చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం


సూర్య

పడకేసిన.. పారిశుద్ధ్యం.!

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలు నుండి ఆర్ అండ్ బి బంగ్లా, ఈద్గా కాంప్లెక్స్, డిసిసి బ్యాంక్ సమీ పంలో పట్టణ ప్రజలను పీడిస్తున్న డ్రైనేజీ సమ స్యను ఎట్టికేలకు మున్సిపల్ అధికారులు చర్య లు చేపట్టారు. ఈనెల 5వ తేదీన నేటిసూర్య దినపత్రికలో పడకేసిన పారిశుద్ధ్యం.. మాటలు తప్ప.. చేతులు లేవు అనే కథనం ప్రచు రించింది. ఈ కథనంపై స్పం దించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు వెంటనే మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్నిజెసిబి ద్వారా తొలగించారు. ముఖ్యంగా వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ కాలవల్లో పేరుకుపోయిన మురికి నీరు వర్షపు నీటితో కలిసి రోడ్లపై ప్రవహించేది. దీంతోవాహనదారులతోపాటు ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యంగా గురయ్యేవారు. ప్రజల సమస్యలపై నిరంతరం కథనాలను ప్రచురిస్తున్న నేటి దినపత్రికసూర్యయాజమాన్యానికి మున్సిపాలిటీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





# విశ్వం కళాశాలలో ఆన్లైన్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

– ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులు




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ లర్నింగ్ అటల్ అకాడమీతో కలిసి సూపర్ కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ ద్వారా డిజిటల్ మార్పును సాధన చేయడం అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం నందు విశ్వం ఇంజనీరింగ్‌కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి సూపర్ కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ యొక్క మౌలిక మరియు పురోగమించిన అవగాహన గురించి మాట్లాడారు. విశ్వం గ్రూప్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ప్రస్తుత సమాజం ఏఐ మరియు డేటా సైన్స్ మీద ఆధారపడి ఉంది కనుక ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్ ప్రోగ్రామ్లను అందరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన120మందికిపైగా అధ్యాపకులు పరిశోధనావిద్యార్థులుఉత్సాహంగా పాల్గొంటున్నారని ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ పి.విశ్వనాథ రెడ్డి తెలియజేశారు.ఇథియోపియా నుండి డాక్టర్ టి.గోపికృష్ణ క్వాంటం కంప్యూటర్ ఏఐ అంశాలపై ప్రసంగిస్తూ క్వాంటం కంప్యూటింగ్ ఉపయోగాలు మరియు ఇది ఎక్కడ ఉపయోగిం చబడుతుందో వివరించారు తరువాత మస్కట్ దేశము నుండి డాక్టర్ మొహమ్మద్ అక్బర్ ఎగ్జాస్కేల్ సూపర్ కంప్యూటింగ్ ఎలా పనిచేస్తుందో సమాజంలో దాని ఉపయోగాలు గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.అంజన్ కుమార్ మరియు డాక్టర్ రాజగోపాల్ రెడ్డి సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.




# పడకేసిన పారిశుధ్యం

విషజ్వరంతో వై కోటలో 3 వ తరగతి విద్యార్థి మృతి

అస్తవ్యస్త పారిశుధ్యంతో సీజనల్ వ్యాధులు విజృంభణ





**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని వైకోట పరిసరాల ప్రాంతాలలో వైరల్ ఫీవర్ ప్రతి ఇంట్లో ఒకరికిద్దరికి డెంగ్యూ మలేరియా జ్వరాలతో బాధలు పడుతున్న పల్లె జనాలు పడకేసిన పారిశుధ్యం స్వచ్ఛ భారత్ పారిశుద్ధ్య కార్మికులు గత మూడు సంవత్సరాలుగా జీతాలు లేక పారిశుద్ధ్యం పనులు పట్టించుకోవడంలేదని పారిశుద్ధ్యానికి ఇచ్చిన తోపుడు బండ్లు సచివాలయం దగ్గర భద్రంగా బూజు పట్టి ఉన్నాయని మరి పరిశుద్ధానికి ఒక ట్రాక్టర్ ఉంది ట్రాక్టర్ కు డ్రైవర్ లేడు వారికి జీతాలు లేవు పారిశుద్ధ కార్మికులకి జీతాలు చెల్లిస్తారని కోరుకుంటున్నాము. టాక్టర్ ఎక్కడుందో కూడ తెలియటం లేదని పారిశుద్ధం. కోడూరు నియోజకవర్గంలో వర్షాలు మొదలైన తర్వాత ఎక్కడ కూడా శానిటైజర్ చేసినట్టు గ్రామాలలో బ్లీచింగ్ చల్లినట్టు దాఖలాలే లేవని వ్యాధుల నియంత్రణ గాలికి వదిలేశారు. అధికారిక లెక్కల ప్రకారం మలేరియా కేసులు ఈ సంవత్సరం ఎక్కువగా నమోదయాయని ప్రైవేట్ ఆస్పత్రుల వైపు పరుగులు తీస్తూ వ్యవసాయ పంటలు గిట్టుబాటు ధర లేక అప్పులు చేసి ప్రైవేట్ హాస్పిటల్లో చూపిం చుకోలేక ఆరోగ్యం గుల్ల చేసుకుంటున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు కొరత ఉన్నాయని ప్రజా ఆరోగ్య వ్యవస్థ నిర్వీర్యమైందని ఫీవర్ సర్వేలు కూడా జరగలేదని వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య ఓబులవారిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మాలిక రమణ కొమ్మేదుల రమణ కటారి గోపాల్ గ్రామస్తులు తెలియజేశారు.ఈ విషయం మీద రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు చొరవ చూపి వై కోట పరిసల ప్రాంతాల వారిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు

# కూటమి పాలనకు జేజేలు పలుకుతున్న రాష్ట్ర ప్రజలు

– అనంతపురం సూపర్ సిక్స్ బహిరంగ సభ సూపర్ హిట్ – తెలుగుదేశం నేత ఆర్.జె.వెంకటేష్ హర్షం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కూటమి పాలనకు రాష్ట్ర ప్రజలు జేజేలు పలుకుతున్నారని,ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకుంటే,చూడలేని విపక్ష నేతలు గగ్గోలు పెడుతున్నారని,మదనపల్లి వైసిపి ఇన్చార్జ్ అనంతపురంలో జరిగిన సభపై విమర్శలు చేయడం మంచిది కాదని రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ మండిపడ్డారు.గురువారం మదనపల్లిలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు మానప్రాణాలకు రక్షణ లేకుండా భయభ్రాంతులతో గడిపారని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని గుర్తుచేశారు.సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అమరావతి,పోలవరం నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి పార్టీ నేతలకు ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని గుర్తుచేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో హంద్రీ–నీవా కాలువలో ఎప్పుడు నీరు పారలేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల వలన కుప్పంకు నీరు చేరుతోందన్నారు.గత వైసీపీ పాలనలో సినిమా సెట్టింగులు వేసి నీరు వచ్చినట్లుగా ఫేక్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. మదనపల్లి వైసీపీ నాయాకుడు నిస్సార్ అహ్మద్ మాత్రం కరోనా సమయంలో ప్రభుత్వం గొప్పగా చేసిందని చెబుతున్నారని,అంత గొప్పగా చేసి ఉంటే డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి పిచ్చివాన్ని చేసి ప్రభుత్వం హత్య చేసిందని, తిరుపతి రుయా హాస్పిటల్ నందు ఆక్సిజన్ అందక అనేకమంది మరణించారని గుర్తుచేశారు.మద్యం ధరలు వైసీపీ ప్రభుత్వం పెంచిందని చెప్పిన నేరానికి మదనపల్లెలో ఓం ప్రకాష్ అనే దళితున్ని చంపే శారని,ప్రతి పక్షంలో ఉన్న వారు హుందాగా ప్రవర్తించాలని సూచిం చారు.తీవ్ర ప్రస్టేషనులో జగన్మోహన్ రెడ్డి కాలం వెళ్లబుచ్చు తున్నాడని,పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపోదని గ్రహించాలని ఎద్దేవా చేశారు.మరోసారి అనంతపురం సభకు తరలివచ్చి విజయవంతం చేసిన కార్యకర్తలు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల రామచంద్రనాయుడు,రెడ్డప్ప,రమణ,బద్దెలరాజన్న,గోవర్ధన పాల్గొన్నారు.

# జంపాల పాపయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం శింగిరి వారిపల్లె గ్రామనివాసి జంపాల పాపయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం నాడు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిబత్యాలచంగల్‌రాయలుతన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్న దుకాణాలను సీజ్ చేయాలి

– సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** యూరియా పంపిణిలో అక్రమాలకు పాల్పడుతున్న ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మదనపల్లి వ్యవసాయ అధికారి,మదనపల్లి తహసిల్దార్లలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో బెంగళూరు రోడ్డు నందు ఉన్న సూర్యకుమార్ ఫర్టిలైజర్స్ వాళ్ళు యూరియా సరఫరా చేస్తున్నారని దాదాపు 500 మంది రైతులు చేరుకున్నారు.ఫర్టిలైజర్ పేరుతో ఉన్న స్లిప్పులను కొందరు పంచుతున్నారు.స్లిప్పులు పంపిణీలో గందరగోళం కారణంగా రైతుల ఆందోళన చెంది గొడవలు చేసుకున్నారు.పరిశీలించిన సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించిన సిపిఎం నాయకులు వ్యవసాయ అధికారులకు రైతు సేవ కేంద్రాలకు సంబంధం లేకుండా నేరుగా సూర్య కుమార్ ఫర్టిలైజర్ పేరుతో ఉన్న స్లిప్పులు ప్రైవేటు వ్యక్తులు పంపిణీ చేయడం కారణంగా యూరియా బ్లాక్ మార్కెట్టుకుతరలుతుందని అనుమానం పెరగడంతో రైతులు ఆందోళన చేశారు.ఈ రకంగా స్లిప్పులు పంచే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించిన రైతులు,సిపిఎం కార్యకర్తలపైన దినేష్ సోమశేఖర్




దాడి చేయడానికి ప్రయత్నించారు. అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి అక్రమ పద్ధతిలో స్లిప్పులు పంచుతున్న దినేష్ సోమశేఖర్లపై చర్యలు తీసుకోవాలని సూర్య కుమార్ ఫర్టిలైజర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు నరసింహ,రైతులు పాల్గొన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యం

వ్యవస్థాపక అధ్యక్షుడు కలిచెట్ల రెడ్డి గణేష్ స్పష్టం – ప్రజాసేవకై త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశం – రాజకీయలలో యువత ఉనికిని చాటిచెబుతాం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** యువశక్తిని బలోపేతం దిశగా తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి త్వరలో ప్రవేశించబోతున్నట్లు యువశక్తిఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపైన ఫౌండేషన్ కుటుంబ సభ్యులతో కలసి చర్చించి,భవిష్యత్తు కార్యాచరణతో అడుగులు వేసే విధంగా సమాలోచనలు చేస్తున్నామని వెల్లడించారు.ఇప్పటి వరకు సేవా కార్యక్రమాల్లో యువత పాత్రను సమాజానికి చాటిచెప్పామని ఇకపై రాజకీయంగా యువశక్తి పాత్రను చాటిచెప్పడానికి సహకరించే రాజకీయ పార్టీలో చేరడానికి వెనుకాడబోమన్నారు.ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు తమ పరిధిలో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ముందుకు సాగడం జరిగిందని గుర్తుచేశారు.ఇందులో భాగంగా పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయాన్ని అందించటం,వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు నివ్వడం,అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు తమవంతుగా వైద్య సేవలు అందించడం,కొంత వరకు ఆర్థికంగా సహాయ చేయడం,అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు చేయడం,గ్రామీణ,పట్టణ శివారు ప్రాంతాల్లోని పేదల పిల్లలు బడికి పంపేవిధంగా చైతన్య పర్చడంతోపాటు బడి బయట పిల్లలను గుర్తించి వారు తిరిగి చదుకునేలా ప్రోత్సహిస్తూ అవగాహన పెంపొందించడంతోపాటు అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.తమ సేవలు ఆర్థికంగా పరిమితులోపే ఉండటంవల్ల అనుకున్న లక్ష్యాలను అందుకోలేక పోతున్నామని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో యువతకు రాజకీయాల్లో అవకాశం ఇచ్చి ప్రోత్సహించే పార్టీలలో చేరే విధంగా ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు.యువత కూడా రాజకీయాల్లో రాణించగలిగినపుడు మాత్రమే భవిష్యత్తుకు బాటలు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు.అలాగే అభివృద్ధి పలాలు అర్హులైన వారికి అందించడానికి వీలు



కలుగుతుందని అభిప్రాయపడ్డారు.అంతే కాకుండా యువ శక్తి ఫౌండేషన్ సేవలను అన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచన చేస్తున్నామని ఇందుకు భవిష్యత్తులో సహకరించే పార్టీతో కలసి ప్రయాణం చేయడానికి వెనుకాడమని ఆయన వెల్లడించారు.

## మర్యాద పూర్వకంగా మాజీ మంత్రులను కలిసిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాజమండ్రిలో గురువారం మధ్యాహ్నంమంజీరా సరోవర్ హెూటల్ నందు మాజీ హెూంమంత్రి తానేటి వనిత, మాజీమంత్రిచెల్లుబోయినవేణుగోపాలకృష్ణ , మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి వారి ఇరువురితో భేటీ అయిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులువారినిమర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## చమర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**రాజంపేట,మేజర్‌న్యూస్:** రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిర్ణీత సమయంలో వారి అవసరాలకు అనుగుణంగా , వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కున్న బాధితులకు చేయూత అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందిన వారు గుంటూరు భాగ్యమ్మ 66804,పేరూరు కృష్ణయ్య 153930,షేక్ సర్దార్ భాష 77063, సిగొల్ల వెంకటసుబ్బయ్య 22114, చమర్తి సునీత 41112, గుడారు వెంకట మనోహర్ 40125, చింతకుంట వెంకటసుబ్బమ్మ 40000, కొంగని శ్రీనివాసులు 40000, అమ్మినేని లక్ష్మమ్మ 52284, ఏ రమేష్ 155302, పాలేటి పాపయ్య32500, బిట్టా దేవమ్మ37205, లేబాక మల్లేశ్వరి42378, రెబ్బ బాలకృష్ణ25000 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేశారు.

## ఎంపీ మిథున్ రెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలి

### పుట్టినరోజు వేళ కొత్తవారిపల్లి సర్పంచ్ మహేష్ బాబు ఆకాంక్ష - కాశీరావుపేటలో కేక్ కటింగ్,అన్నదానం - హాజరైన నిస్సార్ అహమ్మద్,అనూష రెడ్డి





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజకీయ జీవితం ఎప్పుడూ బాగుండాలని కొత్తవారిపల్లి సర్పంచ్ పి.మహేష్ బాబు ఆంజనేయ స్వామిని వేడుకున్నారు.గురువారం ఎంతో భవిష్యత్తు ఉన్న నేత,రాజంపేట ఎంపీగా హేమహేమీలను ఓడిఒచిన ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని సర్పంచ్ మహేష్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.మిథున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాశీరావపేటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో తొలుత సర్పంచ్ పూజలు నిర్వహించారు.ఏమాత్రం సంబంధం లేని అక్రమ లిక్కర్ కేసులో జైలు నుండి కడిగిన ముత్యములాగా బయటకు రావాలని ఆంజనేయస్వామిని మహేష్ బాబు పూజించారు.ఆ తరువాత గ్రామంలో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి,కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ బాబు మాట్లాడుతూ తన రాజకీయ జీవితానికి ఆరాధ్య దైవంగా భావించే అన్న మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను నిరుపేదలు,వైఎస్ఆర్సిపి కార్యకర్తల మధ్యన జరుపుకోవడం సంతోషాన్నిస్తున్నట్టు తెలిపారు.నిత్యం ప్రజాసేవలో తరించే మిథున్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు మహేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మదనపల్లినియోజకవర్గ వైసిపి పరిశీలికులు నూతనకాలువ అనూష రెడ్డి,మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి,సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపీటీసీ మురళి,వైసిపి యువ నాయకులు తట్టి నాగరాజ రెడ్డి,అనంతమునిశేఖర్,గ్రామకన్వీనర్ జయరాం, శివ,సహదేవ,శీన తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగాల నమ్మబలికే వారి బారిన పడకండి

### ఆన్లైన్ ప్రకటనలు వాట్సాప్ ఆఫర్లకు లోన్ అయితే ఆర్థిక నష్టాలు తప్పవు - చిట్వేలి ఎస్సై జి నవీన్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని గాలాలు వేసే వారి బారిన పడితే అటువంటి మోసాలపై జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా యువత మేలుకోవాలని చిట్వేలు ఎస్సై జి నవీన్, వెల్లడించారు. గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఇటు మధ్యకాలంలో రాష్ట్రంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువ సంఘటనలు ఎక్కువయ్యాయని వాటిపై చిట్వేలి మండలంలో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామని గాలాలు వేసే వారి మాటలు విని మోసపోవద్దని ఆయన అన్నారు. ఉద్యోగాల ముసుగులో మోసాలు జరుగుతున్నాయి అన్న విషయం ఆయన తెలియజేశారు. కేవలం స్మార్ట్ ఫోన్ ఉంటే ఇంట్లో కూర్చునే లక్షల్లో సంపాదించవచ్చు అని చెప్పే ప్రకటనలు నమ్మవద్దన్నారు. వాట్సప్, ఫేస్బుక్, టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియాలో వేదిక ద్వారా వస్తున్న సందేశాలను నమ్మవద్దని ఆయన సూచించారు. ఇలాంటి ఆఫర్లకు లోన్ అయితే పలువురు వ్యక్తులు ఇప్పటికే తమ కష్టార్జిత డబ్బులను మోసగాళ్ల చేతిలో కోల్పోయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. టెక్స్ మెసేజ్ ల ద్వారా లింకులు పంపించడం మీకు ఏదో వచ్చేసిందని ఈ లింకును ఓపెన్ చేయమని చెప్పే మెసేజ్ లు ఎక్కువయ్యాయని గుర్తు చేశారు. ఇంటిదగ్గర తల్లి తండ్రి ఎంత కష్టం చేస్తే యువత అభివృద్ధి చెందాలన్న ఆ బిడ్డల కోసం ఆ తల్లిదండ్రుల పాట్లు గుర్తించాల్సిన అవసరం బిడ్డలుగా ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతా నెంబర్లు ఆధార్ పాన్ కార్డు వంటి వ్యక్తిగత వివరాలను పంచుకుంటే భారీ మోసాలకు గురి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనుమానస్పద సందేశం వచ్చినప్పుడు వెంటనే డిలీట్ చేయాలని అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే జాగ్రత్తలు పాటిస్తేనే ఇలాంటి మోసగాళ్లకు అడ్డుకట్ట వేయవచ్చని ఎస్ఐ నవీన్ స్పష్టం చేశారు. పూర్తి సమాచారం మోసగాళ్ల నుండి మీ దగ్గర ఉంటే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. మోసాల బారిన పడి ఉద్యోగాల గాళాలకు గురవుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. చిట్వేలి మండలంలో 21 గ్రామపంచాయతీలోనే ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని అలాంటి సిచువేషన్ లు ఎవరికైనా ఎదురుపడితే పోలీస్ స్టేషన్కు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## వలసపల్లెలో అట్టహాసంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి - ఘనస్వాగతం పలికిన వైసీపీ యువనాయకుడు గువ్వల నాగరాజ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్ఆర్సీపీ జిల్లా యువ నాయకులు జి.నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.గురువారం ఎంపీ మిథున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని వలసపల్లి గ్రామంలో నాగరాజ రెడ్డి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనమాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డికి గ్రామంలో ఘనస్వాగతం పలికారు.బాణాసంచా పేలుళ్ళ,పూల జల్లులతో తిప్పారెడ్డికి స్వాగతం పలుకుతూ నాగరాజ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అక్కడే కేక్ కటింగ్ నిర్వహించి ఒకరినొకరు తినిపించుకున్నారు.ఎంపీ మిథున్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని తిప్పారెడ్డి ఆకాంక్షించారు.మిథున్ రెడ్డి జన్మదినాన్ని ఎంతో వైభవంగా నిర్వహించిన నాగరాజ రెడ్డిని తిప్పారెడ్డి అభినందించారు.అహర్నిశలు పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే ఎంపీ మిథున్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని, ఇలాంటిజన్మదినవేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోవైసిపినాయకులు జన్నే రాజేంద్ర నాయుడు,స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు వద్దు... బంగారు భవిష్యత్తే ముద్దు : మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి విభాగం వారు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవము సందర్భంగా యూనివర్సిటీలో సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ యూ.విజయ లక్ష్మి మాట్లాడుతూ ఓడిపోవడం తప్పు కాదు,విజయానికి అది ఓ మెట్టు మాత్రమేనని,మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు,ఆర్థిక,వ్యక్తిగత,మానసిక ఆందోళనతో మొదలైన కారణాలతో తనువు చాలిస్తు ఉంటారు.మన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతూ ఆత్మహత్య చేసుకుంటూ ఉంటారన్నారు.ఆత్మహత్యల వల్ల నష్టాలు,అనంతర పరిణామాలు వివరిస్తే కొద్దిమేర వీటిని నివారించవచ్చునన్నారు.ఆత్మహత్యల నివారణపై అవగాహణ కల్పించేందుకు అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంఘం (ఐఏఎస్‌పీ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ),ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఎంహెచ్)ల సహకారంతో ప్రతి ఏటా సెప్టెంబర్ 10వ తేదీని ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినంగా నిర్వహిస్తున్నారన్నారు.ప్రతి సందర్భంలోనూ చికాకు పడటం,ఇతరులతో మాట్లాడకుండా ఏకాకిగా ఉం డటం,తాము చేసే ప్రతి పనిలోనూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిద్రలేమితో బాధపడటం మరియు జీవితంలో తనకు కావాల్సింది ఏదీ దక్కలేదని పదేపదే ప్రస్తావించడం లాంటి లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తులు ఆత్మహత్య ఆలో చనలు చేస్తున్నారని గ్రహించాలని,ఇవి గ్రహించిన తమ తోటి విద్యార్థిలు ముందుగా ఆ విద్యార్థి గురుంచి వారి తల్లిదండ్రులకు చెప్పడమో,లేదా తమ అధ్యాపకులకు చేపడమో చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి.రాజేష్ ,ఎన్.సి.సి వి కోఆర్డినేటర్ డాక్టర్ నవీన్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.